కథానిక:

ప్రయత్నం

మూలం :
'విూనన్'

అనుకరణ :
యర్రమిల్లి శ్రీరామచంద్రమూర్తి

శంకరం సిగరెట్టు దమ్ము గట్టిగా లాగి మిగిలినదాన్ని అవతల పారేశాడు. గదిలో ప్రవేశించి, ఓఘడియ పీల్చిన పొగను, ముక్కులోనూ, గొంతులోనూ ఆడించి ఉంగరాల్లా, మెల్లిగా బయటకు వదులుతాడు. మెలికలు, మెలికలుగా తిరుగుతూ పొగ గదిపైకప్పు చేరుకుంటుంది.

ఉద్యోగప్రయత్నంకోసం ఐదు నెలలక్రిందట బొంబాయి వచ్చాడు. ఉద్యోగప్రయత్నం కోసమేమిటి, తనే "దో ఒక ఉద్యోగాన్ని స్వీకరించవలసి ఉంటుందని శంకరం నమ్మక. దానికీ తగినంత కారణం లేకపోలేదు. శంకరం అసలుఊరు చిన్న పల్లెటూరు. ఆ ఊరిలో విశ్వవిద్యాలయడిగ్రీలు సంపాదించిన వారిలో శంకరం మూడవవాడు. ఒకతను కలెక్టరు, మరొకతను ఓ పెద్దవ్యాపారసంస్థలో భాగస్వామిగా ఉండి, ఆ కంపెనీలోనే జీతం మీద మానేజరుగా పనిచేస్తున్నాడు. వారిద్దరకూ అంత మంచి ఉద్యోగాలు దొరకినపుడు తనకు మాత్రం ఎందుకు దొరకదనే ఆశ, శంకరంలో ఏనాటి నుండో జీర్ణించిపోయింది. శంకరానికి ఉద్యోగం సంపాదించుటలో ఏవిధమైన సందేహమూ లేదు. యీఉద్దేశ్యంతోనే శంకరం బొంబాయి వచ్చింది కూడా. ఏఉద్యోగం స్వీకరించాలా అన్నదే యిప్పుడో పెద్ద సమస్యగా పరిణమించింది. తన ఉద్యోగంకోసం, కన్నకలలూ, తలచిన తలంపులు జ్ఞప్తికి రాగానే చిన్న చిరునవ్వు శంకరంముఖంలో తాండవించింది. బొంబాయి వచ్చినతర్వాత మొదటి రెండువారాలూ నెలకు 250 రూపాయిల జీతంమీదగాని ఏ ఉద్యోగం చేయకూడదని నిశ్చయించుకున్నాడు.

గదిలో ప్రవేశించి కుర్చీలో కూర్చోగానే, తన ఉద్యోగపు వేటలోని పథమదివసాల మీదకు పోయింది, శంకరం ఆలోచనంతా. ఒక్కొక్క ప్రయత్నం మనోవీధుల్లో దొర్లిపోతూంటే "రాస్" కంపెనీ చుట్టున జ్ఞాపకావికివచ్చింది. "రాస్" కంపెనీ పుస్తకాల ప్రచురణకర్తలు. దీనిలో ఉద్యోగం దొరికితే చాల బాగుంటుందనుకున్నాడు. శంకరం. అదీకాక ఆకంపెనీ కార్యాలయం చూడగానే, ఆకంపెనీలోనే ఉద్యోగంచెయ్యాలనే కోరికహెచ్చింది. "క్రాపు" సవరించుకుని, నిగనిగలాడే జోళ్లకేసి మరిమరి చూచి తను బొంబాయిరాగానే ముద్రించిన విజిటింగ్ కార్డొకటి లోపలకు పంపాడు. జవాను ఒకడువచ్చి శంకరాన్ని మానేజరువద్దకు తీసుకుని వెళ్లాడు. శంకరం లోపల ప్రవేశించగానే నమస్కరించి నిలబడ్డాడు. "అలా కూర్చోండి" అంటూ మానేజరు" మీకోసం ఏం చెయ్యగలనో చెప్పండి" అన్నాడు. శంకరం కుర్చీలో కూర్చొని తనకు కాబోయే మానేజర్ను కేసి చాల దీక్షగా చూస్తున్నాడు. పొట్టిగా, అందంగా, బట్టతల, నిగనిగలాడే ఆ గడ్డంలేని ముఖంచూస్తే, చిరునవ్వు లొలికిస్తూ, స్వాగతం చెప్తూ ఉంటుందని, అతని క్రింద పనిచెయ్యడానికి అంత చెడ్డమనిషి కాదనుకున్నాడు. దృష్టిక్రిందకు సారిస్తూ, ఎడమచేతికి కట్టిన, వాచీ బెల్టును, పొగ్గా కుడిచేత్తో త్రిప్పుతూ, "మీరు వయస్సులోఉండి, మంచి తెలివితేటలతోనూ, కష్టపడి పనిచేసే ఉద్యోగి కావాలేమో నంటూ వచ్చానని నసిగాడు" శంకరం. అదా సంగతి అంటూ మానేజరు తన కాగితాలకేసి చూచుకుంటూ, శంకరంగారూ! ప్రస్తుతం మీకేం సహాయంచేయలేను, ఖాళీ ఏమైనా ఏర్పడితేనేగాని అన్నాడు, కొంత సందేహిస్తున్నట్టుగా. మీరు సర్టిఫికేట్లకోసం గానీ చూస్తున్నారేమో నా దగ్గర ఉన్నాయంటూ కోటుజేబులో చెయ్యిపెట్టి తియ్యబోతూంటే "అందుకోసం కాదండీ, ప్రస్తుతం మా ఆఫీసులో ఏవిధమైన ఖాళీలూ లేవు. ఏమైనా వస్తే మీకోసం ప్రత్యేకిస్తా, మీ యడ్రసుయిచ్చి వెళ్లం"డన్నాడు మానేజరు. శంకరం మానేజరు దగ్గర శలవుతీసుకుని బయటకు వచ్చాడు. యింటర్వ్యూ తననుకున్నంత జయప్రదంగా లేదు. ఇంతకూ ఖాళీలు లేవేమో. తన యడ్రసు తీసుకున్నాడు గనుక కొంతకాలం నిరీక్షిద్దామనుకున్నాడు.

రెండు వారాలు కాలప్రవాహంలో దొర్లిపోయాయి. ప్రస్తుతానికి గుమాస్తా పని అయినా చాలు, యీలోగా కొంత నేర్పు సంపాదిస్తే ఆఫీసరుద్యోగం దానంతట అదే వస్తుందనుకుని మళ్లీ 'రాస్' కంపెనీకి వెళ్లి "గుమాస్తాఉద్యోగమేనా యిమ్మ"ని అడిగాడు. 'రాస్'కంపెనీలో గుమాస్తా ఉద్యోగాలు కూడా ఖాళీగాలేవు. శంకరం కలతజెందిన హృదయంతో యింటిదారి పట్టాడు. రోజులు గడుస్తున్నాయి శంకరం యింకా ఉద్యోగప్రయత్నంలోనే ఉన్నాడు. రోజు రోజుకూ అనుమానం హెచ్చుతోంది. పర్సుకూడా పల్చబడుతోంది - దీంతో అనుమానం భయంగానూ, భయం మనోవ్యధగానూ మారింది. మూడునెలలు గడవబోయేసరికి, శంకరం తెచ్చుకున్న డబ్బు కాస్తా అయిపోయింది. "డబ్బుకోసం యింటికి వ్రాస్తేనో? - ఛీ! అందుకోసమేనా యిల్లు వదలినది - అదీ కాక వారుమాత్రం ఎక్కడనుంచి తెస్తారు? ఇలా మొదలుపెడితే దీనికి అంతు ఉండదు. అనుకొని డబ్బుకోసం యింటికి వ్రాయడం విరమించుకున్నాడు. ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలనుకుని మూడోసారి 'రాస్' కంపెనీ మానేజరు దగ్గరకు వచ్చాడు. ఈసారి కూర్చోడానికైనా తావు చూపబడలేదు. కొద్దికాలంపాటు శంకరం తన ఎదుట నిలబడి ఉన్నాడని కూడా మానేజరు గమనించలేదు. గొంతు సవరించుకుని తన గాథంతా మానేజరుముందు వెళ్లబోస్తూ, ఎలాగైనా యీసారి తప్పక ఉద్యోగం యివ్వాలనీ, మళ్లీ కొంతకాలంపాటు ఆగమంటే ఆగలేననీ, అన్నాడు శంకరం. మానేజరు కొద్దిగా చికాకుపడి, ఆఫీసు హెడ్‌గుమస్తా మూర్తిగారి కోసం కబురుపంపాడు. పాలిపోయిన శరీరం, అంగుళం దళసరి కళ్ల అద్దాలతో మూర్తి లోపలకు ప్రవేశించాడు. మానేజరు ఆయనతో, మనం యీ శంకరంగారిని ఉద్యోగంలో తీసుకోవచ్చునా? అన్నాడు. మూర్తి శంకరంకేసి ఎగాదిగా చూచి నీవు టైపు కొట్టగలవా? అన్నాడు. కొట్టలేను, కావలిస్తే పదిహేను రోజులలో నేర్చుకుంటా అన్నాడు శంకరం. అదంతా పనికిరాదని మూర్తి తన మామూలు ధోరణిగా ప్రస్తుత విద్యావిధానంమీద చిన్న ఉపన్యాసం మొదలుపెడుతూంటే మానేజరు అడ్డువచ్చి, "శంకరంగారూ - మిమ్మల్ని యిప్పుడు పనిలో తీసుకోలేకపోయినందుకు చాలా విచారిస్తున్నా. నే చెప్పేట్టు మీకు తగిన ఉద్యోగం ఖాళీ అవగానే తెలియపరుస్తా అన్నాడు. శంకరం బొంగురుపోయిన గొంతుకతో అభివందనలు చెప్పి బయటకు వచ్చాడు. నిరాశ మనస్సును బాధిస్తూంది. యీ ప్రపంచమంతా శూన్యంగానూ, తనమీద ఏదో పెద్ద కుట్ర పన్నినట్టుగానూ తోచింది. అప్పటికీ ఉద్యోగప్రయత్నం విరమించలా. ప్రతి ఆఫీసు, కంపెనీ అన్నీ గాలించాడు. ఎక్కడకు వెళ్లినా ఖాళీలేదన్నమాటేగాని "మేం తీసుకుంటా"మని ఎవ్వరూ అనలేదు-యీ జీవితానికి అలవాటుపడ్డ శంకరానికి ఎవ్వరు ఖాళీలేదని చెప్పినా అతని శరీరంనిండా, నేళ్లు జెర్రులూ ప్రాకినట్టుగా తోచేది - యీ ప్రయత్నంలో కొన్నిరోజులు భోజనంకూడా మానుకోవలసి వచ్చేది - ప్రతివిషయంలోనూ అతను జయం పొందలేకపోయినా, అతని మనస్సులో ఏదో ఒకవిధంగా ఉద్యోగం సంపాదిస్తాననే ధైర్యం అలాగే ఉండిపోయింది.

ప్రక్కనున్న వీధిగడియారం పదిగంటలు కొట్టింది - గంటలు వినిపించగానే ఆలోచనా సముద్రంలోంచి బయటపడి, బట్టలు వేసుకుని, గోడలో బిగించిన చిన్న అద్దంలో తల దువ్వుకుని ఏ కంపెనీదగ్గరకు వెడదామా అనుకుంటూ బయటకు వచ్చాడు. ఇంతలో ఏం ఆలోచన వచ్చిందో, జోళ్లు ఓమూలకూ, కోటు మరోమూలకూ విసిరేసి గదిలో కూర్చున్నాడు. ఇంతకూ ఆనాడు ఆదివారం. ఆఫీసులకూ, కంపెనీలకూ శలవు

సాయంకాలం ఎనిమిది గంటలకు "రాస్" కంపెనీ హెడ్‌గుమస్తా మూర్తిగారింటికి వెళ్లి తలుపు తట్టాడు - ఓ ముసలి స్త్రీ తలుపుతీసి మూర్తిగారు బయటకు వెళ్లారు. ఓ గంటలో వస్తారండి - ఎలాగైనా మూర్తిగారిని కలుసుకోవాలని తీర్మానించి దగ్గరగా పార్కు ఉంటే అందులో ఓ బల్లమీద కూర్చున్నాడు. పది నిమిషాలు గడిచాయి. ఓ ముసలాయనవచ్చి శంకరం కూర్చున్న బెంచీమీద కూర్చున్నాడు. ఓ ఘడియ శంకరంకేసి చూచి అగ్గిపెట్టె ఉందా? అన్నాడు ముసిలాయన. శంకరం యిచ్చిన అగ్గిపెట్టెతో చుట్ట ముట్టించి, ఆ వెలుగులోనే శంకరం ముఖలక్షణాలన్నీ పరిశీలించాడు - చాలా ఉక్కగా ఉంది. మేఘాలు కూడ. వర్షం వచ్చేటట్టుఉంది అన్నాడు ముసలాయన శంకరం అగ్గిపెట్టె తిరిగీ యిస్తూ. అలాగే కనుపిస్తూంది అన్నాడు శంకరం. ముసలాయన శంకరాన్ని వదలేటట్టు లేడేమో, కొన్ని నిమిషాలు గడిచాక యీ దగ్గర ఎక్కడైనా ఉంటున్నారా? అన్నాడు - లేదు - ఫోర్టులో ఉంటున్నా అన్నాడు శంకరం. ఏమైనా ఉద్యోగమా? అన్నాడు తిరిగీ ముసలాయన. లేదని సమాధానం యిచ్చాడు శంకరం. ముసలాయన పదిహేను నిమిషాలు ఊరుకున్నాడు. మసకచీకట్లో తన్ను ముసలాయన తరచి, తరచి చూస్తున్నాడని శంకరం గ్రహించాడు. ఉన్నట్టుండి, నిన్నే అనుకున్నా - నాకూ వయస్సు మళ్లుతోందబట్టి ఓ సహాయుడు, కావాలనీ, అని అన్నాడు ముసలాయన. నాది పొగాకువ్యాపారం. కొట్టు అంత పెద్దది కాకపోయినా, డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండాలనీ, మీకు యిష్టమైతే యీ యడ్రసుకు రండంటూ ఓ కార్డు అందిస్తూంటే, క్షమించాలి, నాకదన్నీ అక్కర్లేదు, రేపటి నుండి నన్ను ఉద్యోగంలో నియమించాలన్నాడు శంకరం. మరీ మంచిదంట్లూ ముసలాయన దారితీశాడు-

కొద్దిసేపట్లో శంకరం మూర్తిగారు యింటికి రావడం చూచాడు పదినిమిషాలు ఊరుకుని మూర్తిగారింటికి వెళ్లి తలుపుతట్టాడు.

మరునాడు పదకొండుగంటలకల్లా శంకరం 'రాస్ కంపెనీ మానేజరుదగ్గరకు హాజరయ్యాడు. ఓ గుడ్‌మార్నింగ్ కొట్టి దగ్గరున్న కుర్చీ లాక్కుని, అందులో కూర్చున్నాడు. మానేజరు కొంత కంగారుగా ఎందుకొచ్చారన్నట్టుగా, చూచాడు. "మీరు నాకిస్తానన్న ఉద్యోగంకోసం అన్నాడు శంకరం." ఏదైనా ఖాళీవస్తే యిస్తానన్నానుగా?" అన్నాడు మానేజరు. ఇప్పుడో స్థానం ఖాళీవచ్చిందంటూ మానేజరు టేబిలుమీదఉన్న పేపరు వెయిట్‌ను చేతుల్లో పొగ్గా ఆడిస్తూ, మూర్తిగారి ఉద్యోగం. నిన్నరాత్రినుండీఆయన యీ లోకంలో కనుపించడం విరమించుకున్నాడు అన్నాడు శంకరం. మీ మాటలు నాకు అరమవటం లేదు. "మూర్తిగారు నిన్నరాత్రి హఠాత్తుగా గుండె ఆగి కాలంచేశారు. ఆయనఉద్యోగం నాకివ్వాలన్నాడు. శంకరం ప్రయత్నాలన్నీ మొదటి నుండీ చూస్తూన్న మానేజరు ఒక్కసారిగా తెల్లపోయాడు. ఇంతకూ శంకరం యిప్పుడు 'రాస్' కంపెనీ హెడ్‌గుమస్తా.

ఈ సంవత్సరము ఏప్రెల్ 1-వ తేదీనుంచి ఆయా మూల్యముల తపాలా బిళ్లలపై ఉండెడి బొమ్మలు. ఆ రోజునుంచి మనదేశపు తపాలా బిళ్లలపై బ్రిటిష్‌రాజు జార్జి బొమ్మ ఉండదు.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి